# పోట్లూరు సుబ్రహ్మణ్యం

# తొలితప్పు



అది ఒక చిట్టడవి. దంతి, ఊటి, కలేవెల్లతో నిండి ఉంది. అప్పుడు సమయం మిట్టమధ్యాహ్నం. ఎండ ప్రచండంగా కాస్తోంది. అప్పటివరకు కట్టెలు కొట్టిన ఆడవాళ్లు నీటిమడుగు దగ్గరకొచ్చారు.

నీటి మడుగు సుమారు యాభైగజాల వైశాల్యముంటుంది. అడవిలో మేత మేసే పశువులు అక్కడ నీళ్ళు త్రాగుతాయి. ఎండా కాలం కాబట్టి ప్రస్తుతం అందులో మోకాటిలోతు నీళ్ళున్నాయి. వాళ్ళు సుమారు పదిమంది ఆడవాళ్లు. మోకాటిలోతు నీళ్లలోకి దిగి కాళ్లు, చేతులు, ముఖం చల్లని నీళ్లతో కడుక్కోసాగారు.

సుగుణమ్మ ఓ ఇరవై సంవత్సరాల పిల్ల. యౌవనంలో ఉండి వయసు పొంగులతో నిగనిగ లాడుతూ ఉంటుంది. అప్పుడే ముఖం కడుక్కొని వచ్చిన నరసమ్మ అదే పనిగా సుగుణమ్మను చూడసాగింది. మోకాళ్లపైకి ఎగకట్టిన పావడా, గుండెలమీద ఆచ్ఛాదనలేక ముఖం కడుక్కోవడానికి క్రిందికి వంగినప్పుడు భూమివైపు చూస్తున్న బరువైన గుండెలు, సన్నని నడుమును అదే పనిగా చూస్తోంది.

"ఏంది నరసమ్మో ఆ పిల్లను అట్టా సూత్తుండవు" అంది వెనుకనుంచి తడుతూ వెంకటమ్మ.

"సూడే ఎంగిటీ. నువ్వూ నేనూ ఉన్నం దేనికి. దాన్ని సూడు ఎంత సన్నని నడుము? ఆ ఎదసూడు మనిద్దరంత ఉంది దానికి"

మోకాటిలోతు నీటిలో నిలబడి వాళ్ల మాటలు వింటున్న సుగుణమ్మ తన ఎదవైపు చూసుకొని గట్టుకు పరుగెత్తి సిగ్గుతో పైట గుండెలమీద వేసుకొంది.

"ఏందే. అంత సిగ్గుపడతవు. మా దగ్గరయితే దాసుకొన్నవనుకో. మరి మీ బావదగ్గిర..." ఫక్కున నవ్వింది నరసమ్మ.

"ఛీ... ఫో... నరసత్తా! అట్టాంటి మాటలు మాట్లాడకు" సిగ్గుతో ముడుచుకుపోతూ అంది సుగుణమ్మ.

నరసమ్మ ముసి ముసిగ నవ్వుకొంది.

అందరూ తమ తమ కట్టెల మోపులునెత్తిన పెట్టుకుని పల్లెవైపు బయలుదేరారు. ఒకరివెనుక ఒకరు నెత్తిన భారానికి అటూ ఇటూ ఊగుతూ కాలిబాట వెంట నడుస్తున్నారు.

"ఈ యమ్మికి బాధలు జాస్తి" అంది నరసమ్మ ఉపోద్ఘాతంగా. సుగుణమ్మకు తన పరిస్థితి గుర్తుకు వచ్చింది.

తాగుబోతయి పనీ పాటా లేకుండా వేళకు తిండికొచ్చే తండ్రి ఎప్పుడూ జబ్బుతో ముక్కుతూ, మూలుగుతూ ఇంట్లో పడుండే తల్లి తనకు తోడుగా పుట్టిన నలుగురు చెల్లెళ్ళు, ముగ్గురు తమ్ముళ్లూ గుర్తుకు వచ్చారు. ఆ చిన్న పల్లెల్లో ఉండే యాభై ఇళ్లలో సుగుణమ్మ పరిస్థితే ఘోరం. పల్లెలో మగవాళ్లు మెట్టపొలాలు దున్నిపైర్లు పండించడానికి వెడితే ఆడవాళ్లు, కూలికి లేదా కట్టెలు కొట్టడానికి వెడతారు. కాని తన పరిస్థితి వేరు. తమ్ముళ్లు, చెల్లెళ్ళు చిన్నవాళ్లు.

"ఒసే నువ్వూ మాతో కట్టెలెత్తుకొని పట్నానికి రాయే. ఏదో నాల్రూపాయలు ఆదాయ మొస్తది" లయగా కదిలే సుగుణమ్మ నడుమును చూస్తూ అంది నరసమ్మ.

"నాకేటి తెలుసు ఆడ కట్టెలమ్మడం"

"అయన్నీ నేను సూసుకొంటాగాని నువ్వు రాయే. నీకిక్కడ ఇచ్చే డబ్బులకు ఇంత కింత చూపిస్తాను"

"అంటే పది రూపాయలొస్తయా"

"ఇంకా జాస్తే. నామాటిని మాతో రాయే"

సుగుణమ్మ రోజూ కట్టెలు కొట్టి ఇంటికి తెచ్చి మోపులు అమ్ముతుంది. మోపు అయిదు రూపాయల లెక్కన నరసమ్మలాంటి వాళ్లు కొంటారు. వాళ్లు మళ్లీ వాటిని చిన్న చిన్న మోపులుగా కట్టి లాభాలకు పట్నంలో అమ్ముకొంటారు. అలా రోజూ వెళ్లి అమ్మేవాళ్ళు ఓ పదిమందిదాకా ఉంటారు. సుగుణమ్మకు తనుకూడా వెళ్లి లాభాలకు కట్టెలు అమ్ముకోవాలనుంది.

అందుకే "ముసల్దాన్నడిగి రేపు చెప్తా" అంది.

"రేపెందుకే. ఈరోజే మీ అమ్మను ఒప్పించే పూచీనాది" అంది నరసమ్మ.

**కానీ కిటికీ దగ్గర కూర్చొని కాళ్లు రెండూ సీటుమీద పెట్టుకుని కిటికీలోంచి చీకట్లోకి చూస్తున్న సుగుణమ్మకు ఇవేవీ వినిపించడంలేదు. నిర్వికారంగా చూస్తోంది. ఇలా ఎందుకు జరిగింది. తను ఈ రోజు చేసిన కార్యం మంచా?**

* * *

మరుసటి రోజు సుగుణమ్మ మిగతా ఆడవాళ్లతోబాటు పట్నంలో కట్టెలు అమ్మడానికి బయలుదేరింది. తను కొట్టిన కట్టెల్ని పది చిన్న మోపులుగా కట్టింది. ఆ చిన్న మోపులన్నిటినీ కలిపి ఒక పెద్దమోపుగా కట్టింది.

సరిగ్గా రెండుగంటలకు పాసింజర్లు రైలు ఆ చిన్న స్టేషన్లోకి వచ్చి ఆగింది. ఆడవాళ్ళు తమకు ఎదురుగా ఆగిన కంపార్టుమెంటుల్లోకి కట్టెల్ని చేర్చారు దిగేవాళ్ళని త్రోసుకుంటూ.

సుగుణమ్మ తన కట్టెల మోపును అతికష్టంమీద పెట్టెలోకి చేర్చింది. కొద్దిసేపట్లో రైలు బయలుదేరింది. నాలుగు స్టేషన్లు దాటిన తరువాత వాళ్ళు దిగవలసిన స్టేషనొచ్చింది.

నరసమ్మతోబాటు రైలు దిగి రైలుపట్టాలమీదనే కొద్దిదూరం పోయి అడ్డదారిన రోడ్డుమీదికి వచ్చారు. తరువాత ఎవరిదారిన వాళ్లు వెళ్లిపోయారు.

నరసమ్మ 'కట్టెలో... కట్టెలో' అని అరుస్తూ పోతూ ఉంటే వెనుకనే దిక్కులు చూస్తూ నడుస్తోంది సుగుణమ్మ.

"ఒసే... ఈళ్ళని బతిమలాడి లాభంలేదు. నా కాతాలుండయి ఆడికి పోదాం రా" అంది.

తరువాత ఒక విశాలమైన గేటు తెరచుకొని లోపలికి వెళ్ళి ఆ ఇంటివెనుక వైపునున్న పోర్షను దగ్గరకెళ్లి తలుపుతట్టి "బాబుగారూ... బాబుగారూ..." అంటూ పిలిచింది.

"ఎవరు" అంటూ తలుపు తెరిచిన ముప్పై ఏళ్ల యువకుడు "నువ్వా నరసమ్మా. లోపలికి రా" అంటూ ఆహ్వానించి సుగుణమ్మవైపు ప్రశ్నార్థకంగా చూసాడు.

"ఇది మా పిల్లలే. సుగుణా ఇక్కడే ఉండు. లోపలకెళ్ళి బాబుగారితో బేరం మాట్లాడివస్తా" అంటూ







అతని వెనుకనే పైటకప్పుకొని లోపలికి వెళ్ళింది. తరువాత బయట తలుపులు, కిటికీలు మూసుకొన్నాయి.

సుగుణమ్మ ఎదురు చూస్తూ ఉంది.. ఇరవై నిముషాలకు తలను ముడిచుట్టుకొంటూ తలుపు తీసుకొని ఒక్కతే బయటకొచ్చింది. ముఖంనిండా ఉన్న చెమటను పైటతో తుడుచుకొంది నరసమ్మ.

తరువాత అక్కడనుంచి మరి రెండు ఖాతాల దగ్గరకుపోయారు. అందరూ నరసమ్మను లోపలకు పిల్చి తలుపు వేసుకొన్న వాళ్ళే. సుగుణమ్మకు ఆశ్చర్యంగా ఉంది కట్టెల బేరం కూడా ఇంత రహస్యంగా మాట్లాడాలా అని.

ఇదే విషయం నరసమ్మను కూడా అడిగింది. అమాయకపు సుగుణమ్మ. నరసమ్మ ముఖం ఒక్కసారి నల్లగా మాడి పోయింది. తరువాత ముఖంమీదికి నవ్వు తెచ్చి పెట్టుకుంది.

"ఒసే! నేను పెళ్ళికిముందు రెండేళ్ళనుంచి కట్టెల యాపారం సేత్తుండా. మనకంటూ ఇంత పెద్ద పట్నంలో కొన్ని కాతాలుండడం మంచిది. నీ కట్టెలుకూడా చాలామంది అడిగి(న్రు. నీక్కూడా తొందర్లో కొన్ని కాతాలు ఏర్పాటు జేస్తా"

అప్పటికే బాగా చీకటి పడిపోయింది. కొద్దిసేపటికి సుగుణమ్మ కట్టెలుకూడా అమ్ముడు పోయాయి. సుగుణమ్మకు పాతిక రూపాయలు దాకావచ్చాయి. అవి నరసమ్మ దగ్గరే ఉంచమని ఇచ్చింది. తను పల్లెలో అమ్మితేవచ్చేది పది రూపాయలే.

"నరసమ్మా నేను రోజూ నీతోటే వస్తా" అంది ఆనందంగా.

నరసమ్మ ముసి ముసి నవ్వులు నవ్వి "నేను గూడా నిన్ను వదిలిపెట్టన్లే" అంది సుగుణమ్మ ఆనందంతో పొంగిపోయింది.

నరసమ్మ సందులు, గొందులు తిరిగి చివరకు ఊరికి దూరంగా ఉన్న ఒక రెండంతస్థుల పాతభవనం దగ్గరకు తీసుకెళ్లింది. ప్రహరీగేటు తీసుకొని లోపలికి వెళ్లారు.

బయట వరండాలో ఒక ముసలావిడ నోటినిండా కిళ్ళీ నములుతూ కూర్చొని ఉంది. ఆమె కెదురుగా ఇద్దరు ఆడపిల్లలు కూర్చుని మాట్లాడుకొంటున్నారు. నరసమ్మను చూడగానే ఆ ముసలావిడ ముఖం వికసించింది.

"రా...రా... నరసమ్మా! నీకోసమే చూస్తున్నా! ఈ పిల్లెవరు"

"మనమ్మాయే నక్కా, ఏయ్ సుగుణా. మీా సుబ్బత్తకు నమస్కారం ఎట్టు"

సుగుణమ్మ నమస్కారం పెట్టి భయంగా గోడకు ఒక వైపుగా ఒరిగి నిలబడింది. ముఖం ప్రశ్నార్థకంగా పెట్టిన ఆ ఇద్దరు ఆడపిల్లలకు ఏదో జవాబు దొరికింది.

"ఒసే! చూస్తారేమిటే! పాపను ఇంట్లోకి తీసుకెళ్ళండి" అంటూ అరచింది ముసలావిడ.

"రా వెల్దాం" అంటూ వాళ్ళిద్దరూ చెరొకవైపుగా నిలబడి సుగుణమ్మను లోపలికి తీసుకెళ్లారు.

"సుగుణా నీకేం భయంలేదు. ఇది నీ సొంత ఇల్లేననుకో" కేకపెట్టింది వెనుకనుంచి నరసమ్మ.

కొద్దిసేపు పిచ్చాపాటీ మాట్లాడుకొని ఇద్దరూ లోపలకి వెళ్లారు.

సరిగ్గా వేకువ జామున మూడుగంటలకు ముందు నరసమ్మ, వెనుక సుగుణమ్మ ఆ ఇంట్లోనుంచి బయటికి వచ్చారు.

"నరసమ్మా ఈ రాత్రికి ఉండరాదూ రేపొద్దువు"

"లేదక్కా నేనొక్కదాన్నయితే ఉండిపోదును. ఈ పిల్ల రాత్రికి ఇంటికిపోక పోతే వాళ్ల దిగులుపడి పోతారు"

రిక్షావాడు వీళ్ళకోసమే ఎదురు చూస్తున్నట్లు రోడ్డుమీద నిలబడి ఉన్నాడు. రిక్షాలో ఎక్కికూర్చోగానే రిక్షా బయలు దేరింది. రిక్షాలో సరుకులతో నిండిన ఒక పెద్ద సంచి ఉంది. నరసమ్మ ఏదేదో మాట్లాడించబోతే సుగుణమ్మ పలుకలేదు. నరసమ్మ మళ్ళీ మాట్లాడలేదు. వాళ్ల స్టేషన్లోకి వచ్చేసరికి పాసెంజరు రైలు ఆగి ఉంది. వాళ్ల స్టేషన్లోంచి గాకుండా ఇంతకు ముందు వచ్చిన అడ్డధారిన వెళ్లి ఒక కంపార్టుమెంటులో కూర్చొన్నారు. రిక్షావాడు సంచిమోసుకొచ్చి నరసమ్మ కాళ్ళదగ్గర పెట్టాడు. నరసమ్మను చూస్తూనే అదే పెట్టెలో ఉన్న వెంకటమ్మ ఆమె ప్రక్కన కూర్చొంది.

సంచీ చూపిస్తూ "ఇయన్నీ ఈరోజు సుగుణ సంపాయించింది" అంది నరసమ్మ నవ్వుతూ.

"ఓ యమ్మో... గట్టిపిల్లే" ముక్కున వ్రేలేసుకొంది వెంకటమ్మ.

"అయిదుగురు" అంది చేయి పైకెత్తి వ్రేళ్ళు చూపిస్తూ గుసగుసగా నరసమ్మ.

"నేను మొదట్లో ముగ్గురికే కేకలేస్తా బయటికి వచ్చినా. దీని ఓర్పుకు మెచ్చుకోవాల"

"నిజం. నేనప్పుడే సెప్పినానుగదా. ఇది అదుస్టమంతురాలని. బాగా సంపాదిస్తది" మెచ్చుకోలుగా మాట్లాడింది నరసమ్మ.

కాని కిటికీదగ్గర కూర్చొని కాళ్ళు రెండూ సీటుమీద పెట్టుకొని కిటికీలోంచి చీకట్లోకి చూస్తున్న సుగుణమ్మకు ఇవేవీ వినిపించడంలేదు. నిర్వికారంగా చూస్తోంది. ఇలా ఎందుకు జరిగింది. తను ఈరోజు సేసిన కార్యం మంచా? సెడా? ధర్మమా, అధర్మమా? మనిషికి డబ్బులోనే సుకం ఉందా? ఆలోచిస్తూ ఉంది. ఆ పాతరెండస్తుల మేడలో జరిగిన సంఘటన ఆమెకు పదే పదే గుర్తుకు రాసాగింది....

సుగుణమ్మను లోపలికి తీసుకుపోయిన ఇద్దరు ఆడపిల్లలు ఆమెను బాత్‌రూములోకి తీసుకెళ్లారు. ఆమె సిగ్గుపడుతున్నా వినకుండా బలవంతంగా బట్టలు విప్పదీసారు. ఆమె సహజ సౌందర్యానికి ఇద్దరూ నోర్లు తెరిచా రు. మూడువైపులా అద్దంలోచి తన రూపం కనిపిస్తోంటే సిగ్గుగా ఎదకు చేతులు అడ్డుపెట్టుకొంది సుగుణమ్మ. పైన్నుంచి నీళ్ళు జర. జరా పడసాగాయి.

పది నిముషాలలో స్నానమయింది. తరువాత ఆమెకు పసుపురంగు పట్టుపరికిణీ, జాకెట్టు వేసారు. సుగుణమ్మ భయంగా గుండెల్నికప్పుకొంటూ "పైట" అంది.



## పాదాలు

"ధర్మం నాలుగు పాదాలపై నడవాలంటే ఎలాంటి నాయకుణ్ణి ఎన్నుకోవాలి?" టీచర్ అడిగాడు స్టూడెంట్‌ని.

"నాలుగు పాదాలున్న నాయకుణ్ని సార్" ఠక్కున జవాబిచ్చాడు.

—ఆర్. రాజేంద్ర (హైదరాబాద్)

"ఛ... పైటొద్దు. ఇప్పుడు నువ్వు లంబాడీ పిల్లవులా బాగున్నావు. పద భోం చేద్దాం" అంటూ తీసుకుపోయారు.


అందరూ డైనింగు టేబులు చుట్టూ కూర్చొన్నారు. ఎప్పుడూ అలవాటులేని సుగుణమ్మకు ఆ డ్రెస్ ఫ్రీగా, హాయిగా ఉంది. టేబులు దగ్గర కూర్చొన్న మిగతా ఆడపిల్లలంతా సుగుణమ్మ అందాల్ని విచిత్రంగా చూడసాగారు.

టేబులుమీద వేయించిన గుడ్లు, చికెన్ ఫ్రైలు, బిర్యానీలు ప్లేట్లలో వచ్చి చేరాయి. ఆ పాతమేడలో ఉన్న అందరి ఆడపిల్లలతోబాటు సుగుణమ్మ కూడా కడుపునిండా తింది. భోజనం అయిన తరువాత కిళ్ళీ ఇచ్చారు. తియ్యటి కిళ్ళీ ఆమెకెంతో హాయిగా, ఆనందంగా ఉంది. కిళ్ళీ తిన్న తరువాత ఆమెను పైకి తీసుకెళ్లారు. పైకి పాతదిగా కనిపించే ఆ భవనంలో ఎన్నో చిన్న చిన్న రూములున్నాయి. అవి ఎంతో సుందరంగా అలంకరింపబడి ఉన్నాయి.

"సుగుణమ్మా! ఈ గదిలో పడుకో. నరసమ్మ వెళ్ళేటప్పుడు నిన్ను తీసుకొని వెల్తుందిలే" అంది ఒక గదితీసి చూపిస్తూ తనకు స్నానం చేయించిన అమ్మాయిల్లో ఒక అమ్మాయి. సుగుణమ్మ లోపలికి వెళ్లగానే బయట తలుపేసింది.

లోపల గదిలో సుగుణమ్మకు మెత్తటి పరుపు, మంచం కనిపించాయి. ఆ స్పాంజి పరుపు, దిండును వత్తిచూసేసరికి సుగుణమ్మకు హాయిగా నిద్రవచ్చిన అనుభూతి కలిగింది. గోడకు బిగించిన అద్దం ఎదురుగా నిలబడి బిగువైన తన అందాల్ని చూసుకోసాగింది. ఆమె కంతా రంగుల కలలా ఉంది.

ఇంతలో వెనుకనుంచి ఎవరో బలంగా కౌగిలించుకోవడంతో వెనక్కి తిరిగి చూడబోయింది. ఆ బలిష్టమైన





## గొప్ప

"సూర్యచంద్రుల్లో ఎవరు గొప్పో చెప్పు" టీచర్ ప్రశ్నించింది.

"చంద్రుడు" వెంటనే చెప్పాడొకడు.

"ఎందుకు గొప్పో చెప్పు"

"సూర్యుడేమో పగలు వెలుగున్నప్పుడు కాంతిస్తాడు. కానీ చంద్రుడు చీకటి రాత్రిళ్ళు కాంతినిస్తాడు. అందుకే మరి చంద్రుడు గొప్ప" వివరించాడు.

—ఆర్. రాజేంద్ర (హైదరాబాద్)

చేతుల్లోంచి బయటపడడం తేలిక అనిపించలేదు. ఆమె కేకలేస్తూ గింజుకొనేసరికి కొద్దిగా వదిలినట్లే వదిలి తనవైపు తిప్పుకొని గట్టిగా కౌగిలించుకొన్నాడు ఆమెను.

ఆమె మెత్తని గుండెలు అతని రాయిలాంటి ఛాతీకి అతుక్కొన్నాయి. "నరసత్తో... నరసత్తో... ఓయమ్మో ... ఓయమ్మో" అంటూ కేకలు వేయసాగింది.

"పిచ్చిదానిలా ఎందుకలా అరుస్తావ్. మీ నరసత్త ఏం చేస్తుందో చూడు" అంటూ ఆమెను బలంగా పట్టుకొని కిటికీ దగ్గరకు నడిపించుకు వచ్చాడు.

కిటికీలోంచి క్రిందికి చూసింది. నరసమ్మ, ఇంకొకతను కలిసి ఇంటివెనుక మైదానంలో... ఆ దృశ్యాన్ని అలాగే చూడసాగింది.

అతను కిటికీ తలుపులు మూసేస్తూ "చూసావుగా. ఇది సుబ్బమ్మ కంపెనీ. నిన్ను అయిదుగురం కలిసి రెండువందల రూపాయలిచ్చి ఈ రాత్రికి బుక్ చేసుకొన్నాం. రాత్రంతా మా చేతుల్లో ఉంటావ్" అన్నాడు.

సుగుణమ్మ అతన్నుంచి విడిపించుకోలేక గుండెలమీద గుద్దసాగింది. అతనికి కోపం వచ్చి చేతిలో ఉన్న కాలే సిగరెట్‌ను ఆమె చేతికి అనించాడు.

"అమ్మో" అంటూ వెల్లికిలా మంచంమీద పడిపోయింది. అతడు ఇక కదలనీయలేదు.

తరువాత, ఇంకొకడు, మళ్ళీ ఇంకొకడు. ఇలా వేకువ జాము వరకూ అయిదుగురూ తనను ఏమేం చేయాలో అన్నీ చేసారు. మొదట్లో గట్టిగా కేకలు పెట్టిన సుగుణమ్మ ఇక అరవడం మానుకొంది.

వేకువ జామున మూడు కావస్తుండగా అడపిల్లయవచ్చి సుగుణమ్మను క్రిందికి తీసుకెళ్లి ఆమె పాతబట్టలు తొడిగారు. వరండాలోకి వచ్చేసరికి నరసమ్మ అక్కడ కూర్చొని ఉంది.

* * *

సుగుణమ్మ రాత్రి జరిగిన సంఘటనను జ్ఞప్తికి తెచ్చుకొంటూ ఇటు చూసేసరికి రైలు ఒక చిన్న స్టేషనులో ఆగి ఉంది.

"టికెట్... టికెట్... అంటూ పెట్టెలోకి వచ్చాడు టి.సి.

ఆ లైనులో ఉన్న వాళ్ల టికెట్లు చూసి సుగుణమ్మ దగ్గరకొచ్చి "టికెట్ ఏదీ" అన్నాడు.

సుగుణమ్మ భయంగా బేదిరిలబడి "లేదు" అంది.

"అయితే పద స్టేషనుకు" అంటూ ఇటు తిరిగి నరసమ్మను టికెట్ అడిగాడు.

"సారూ టైములేక తీసుకోలేదు. రేపు తీసుకొంటాం బాబూ" అంది.

"ఈ వేషాలన్నీ నాదగ్గర కాదు. దిగండి ముందు క్రిందికి" అంటూ అరిచాడు. తరువాత మిగతావాళ్ల టికెట్లు చూడసాగాడు.

నరసమ్మ మెల్లగా సుగుణమ్మను చేరి "మవ్వే మమ్మల్నిప్పుడు కాపాడాల లేకపోతేమనం ముగ్గురం ఇప్పుడు జైలుకు పోవాల్సొస్తది"

"జైలుకా" భయం భయంగా అంది సుగుణమ్మ.

"అవునే. నెలరోజులు"

"ఓ యమ్మో" అంది అసంకల్పితంగా.

"అవునే. అందుకనే మళ్ళీ ఆయన వెనకనే పో. మనల్ని వదిలిపెడతాడు. మళ్ళీ నిన్ను పెట్టెదగ్గరికి తీసుకొస్తాడులే".

"నరసమ్మా జి.టి. ఎక్స్‌ప్రెస్ క్రాసింగు ఉంది. బండి ఇంకో అరగంట ఇక్కడుంటుంది"

"అంతా రడీ బాబూ! సుగుణమ్మా అయ్యగారితోటే అక్కడిదాకా ఎల్లిరా. లేకపోతే అందరం జైలుకి ఎల్లాల్సొస్తది"

టి.సి కంపార్టుమెంటు దిగి ప్లాటుఫారం మీద నిలబడ్డాడు. వెనుకనే సుగుణమ్మ దిగింది. అతని వెనుకనే నడవసాగింది.

అరగంట తరువాత మరలా సుగుణమ్మ కిటికీ దగ్గర యథాస్థానంలో తలవంచుకొని కూర్చొంది.

"ఎక్కడ కాబిన్‌లోనేనా"

"......"

"ఇంకెక్కడుంటది మరి"

"కాబినోడు కూడానా"

"......"

"ఆ! వాడు వదలి పెడ్తాడా మనకి తెలియదా ఆ సంగతి" నరసమ్మ అడిగిన ప్రశ్నలకు సుగుణమ్మ ఏమీ సమాధానం చెప్పకపోయినా. వెంకటమ్మ అన్నిటికీ తనే జవాబులు చెప్పింది.

ఆ రైలు పెట్టెలోకి పల్లగాఉన్న ప్రయాణీకులు ఈ సంభాషణను వినే తీరిక లేనట్లు నిద్రలోకి జోగుతున్నారు.

తూర్పున చీకట్లు విడిపోతుండగా వాళ్లు దిగవలసిన స్టేషనొచ్చింది. నరసమ్మ ఆ పెద్ద సంచీని నెత్తిన పెట్టుకొని ముందు నడవసాగింది. వెనుక వెంకటమ్మ. ఆఖరులో సుగుణమ్మ వళ్ళంతా పైటకప్పుకొని నడవసాగింది.

నరసమ్మ తానే సుగుణమ్మ ఇంటికి వచ్చి తడిక నెట్టింది 'ఒదినా' అంటూ.

"ఎవరెహె" అంది ఇంట్లోంచి ఒక ఆడగొంతు పీలగా.

"నీ కూతురే. నీ కూతురొచ్చింది"


"నాయమ్మ వచ్చిందీ. రాత్రంతా ఏటయిందే"

"రాత్రి తొమ్మిది గంటల బండీ తప్పిపోయిందొదినా. స్టేషన్లోనే ఉండి ఏకువబండి కొచ్చినం. ఇదుగో ఈ సంచీ అందుకోముందు".

సంచీ అని వినబడేసరికి బలహీనంగా పేరుకు తగ్గట్టు జే రోగిష్టి పుల్లమ్మ ఆశగా వాకిట్లోకి వచ్చి బరువైన సంచీ అందుకొని భారంగా లోపలికి లాక్కుపోయింది. 'ఇంద' అంటూ ఓపది పది రూపాయల నోట్ల నందించి వెళ్లిపోయింది నరసమ్మ.

సుగుణమ్మ తల్లి ప్రశ్నలకు జవాబులు చెప్పకుండా కుక్కిమంచం మీద వాలి నిద్రకుపక్రమించింది.

సుగుణమ్మ తల్లి ఆనందంగా సంచిలోని బియ్యాన్నీ, పప్పుల్నీ ఇంట్లో సర్దసాగింది. వందరూపాయల్ని ఒకటికి



పదిసార్లు మాసుకొని ఎక్కడ జాగ్రత్తచేయాల్నో అర్థంగాక తికమకపడ సాగింది.

తెల్లవారింది మొదలుకొని సుగుణమ్మ తల్లిదండ్రులు, సుగుణమ్మ చెల్లెళ్లు, తమ్ముళ్లు అక్క 'సామర్థ్యాన్ని పొగడసాగారు. తల్లిదండ్రులు తమను ఉద్ధరించడానికి పుట్టిన కులదేవత అని అన్నారు. అంతా వింటున్న సుగుణమ్మకు చావాలనిపించింది.

తను ఎలా సంపాదించిందో వీళ్ళకేం తెలుసు. తెలిస్తే వీళ్ళేమయిపోతారు. తనను తిట్టి కొడతారా. అలా అయితే పరవాలేదు. అట్లాగాక ఆకలి కడుపులతో, తీరని వేదనతో కుంగిపోయే అమ్మా, అయ్యా తనను ఆపనికే పొమ్మంటే... ఛీ... ఎట్టి పరిస్థితుల్లోనూ తనాపని చేయదు. ఆకలితో మాడయినా వస్తుంది. లేకపోతే ఉరేసుకొని వస్తుంది.

ఒకరోజు తన ఇంటికొచ్చిన బావ ఒంటరిగా చూసి తనను చేయిపట్టుకొన్నాడు. చెంప పగులగొట్టి తను ఎంత అవమాన పరిచింది. ఇప్పుడు తనను ఎడుగురు మానభంగం చేస్తే ఏమనగలిగింది. ఆరోజు అంత అవమానం పొందిన తన బావ ఇంటికిరాను ముఖం చెల్లక ఇప్పటికీ మనుషులచేత కబురుపంపి తన యోగక్షేమాలు తెలుసుకొంటున్నాడు. ఇది తన తొలి తప్పు. ఇక మళ్ళీ మళ్ళీ చేయదు. బావ వప్పుకొంటే బావకు అంతా చెప్పి పెళ్లి చేసుకోవాలి. లేదంటే చచ్చిపోవాలి ఇదీ సుగుణమ్మ నిర్ణయం.

సాయంత్రం అవుతూండగా వచ్చింది నరసమ్మ.

"ఏమే సుగుణా! ఇంకా వళ్లు నొప్పులు తగ్గలా?? అంది మంచంమీద కూర్చొంటూ. సుగుణమ్మ అటు తిరిగి పడుకొంది.

"అప్పుడే వద్దులే. కొత్తగదా. వారం అయింతరువాత మళ్లీ తీసుకుపోతాను".

లేచినిలబడి "ఓయమ్మో! నీవంత అందంగా ఉన్నావని, నీకోసం అందరూ పడిసస్తారనే కదా నీ బెట్టు. నువ్వే సంపాయించుకో. మా కొద్దులే" అంది నిష్ఠూరంగా.

"ఉండు" అంది సుగుణమ్మ టక్కున లేచి నిలబడుడూ.

నరసమ్మ ఆశ్చర్యంగా నోరుతెరచి "ఈరోజుకూడా వస్తవా ఏంది?" అంది.

సుగుణమ్మ క్షణంలో మూలనున్న పాతచీపురు చేతిలోకి తీసుకొని నరసమ్మ ముఖంమీద, తలమీద అదేపనిగా బాదసాగింది.

"ఒసే...ఒసే... నీకిదేం పొయ్యేకాలమే. దొంగలం..."

"అవునే. నీకిదేనే శాస్తి. నీలాంటి పాడుముండలు ఈ వూళ్ళో ఉండకూడదు. ఇంకో నిముషం ఇక్కడున్నావంటే పాతచెప్పు తిరగేసి కొడతాను. నా జీవితాన్ని నాశనం సేసినావు గదే"

నరసమ్మ కేకలు పెట్టుకొంటూ వీధిలోకి పరుగెత్తింది. ఆమె అలా ఎందుకు ఏడుస్తూ పరుగెడుతుందో అర్థంకాక చూస్తున్నారు వీధిలోవివాళ్లు.

*



## అంకితం

"ప్రేమ ఫలించి పెళ్ళయింది. ఇక నా జీవితం నీకే అంకితం" పరవశంగా చెప్పాడు వెంకట్రావ్ భార్యతో.

"బాగానే ఉన్నారు. మీ జీవితం నాకంకితం చేస్తే ఇంట్లో పనులూ, బైటపన్లూ ఎవరూ చేస్తారూ?" బెదురు లేకుండా శుభ్రంగా అడిగేసింది సుందరి.

—ఆర్. రాజేంద్ర (హైదరాబాద్)


ఆంధ్రా హెరాల్డ్ రాబిన్స్
చందు సోంబాబు
పరమహింస
వివరాలు త్వరలో